గ్రీన్ క్రెడిట్స్ విధానం.. పచ్చదనం కోసం వినూత్నం

నేటి ప్రపంచీకరణ యుగంలో పారిశ్రామికీకరణ అనేది ఒక అవశ్యక చెడు (Necessary Evil)గా పరిణమించింది. ఆధునిక ప్రపంచ దేశాల సరసన నిలబడటానికే కాదు, దేశ ప్రజలకు ఉపాధి కల్పన పెంచాలన్నా పారిశ్రామికీకరణ బాట పట్టక తప్పడం లేదు. పరిశ్రమల స్థాపనకు నీటి సదుపాయాలున్న భూములు అవసరం. సాధారణంగా భారీ స్థాయిలో భూమి పారిశ్రామిక అవసరాలకు బదలాయించేటప్పుడు పెద్ద ఎత్తున చెట్ల నరికివేత గాని, అటవీ భూములు చదును చేయడం గాని జరిగి పెద్ద ఎత్తున పచ్చదనం హరించబడుతుంది. దీనికి తోడు ఆ పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యం, శిలాజ ఇంధనాల వాడకం వెరసి హరితగృహ ప్రభావం, వాతావరణ మార్పులు తీవ్రతరం అయ్యాయి.

- ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి, పచ్చదనాన్ని పెంచి వాతావరణ మార్పులను అరికట్టడానికి, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు భారత ప్రభుత్వం వేసిన ముందడుగే గ్రీన్ క్రెడిట్ విధానం. 2013, అక్టోబర్‌లో తీసుకువచ్చిన ఈ విధానానికి ఇటీవల మరికొన్ని నిబంధనలు జత చేశారు. ఈ నేపథ్యంలో అసలు గ్రీన్ క్రెడిట్స్ అంటే ఏమిటి? గ్రీన్ క్రెడిట్స్‌కు సంబంధించి ప్రభుత్వ గత విధానం ఏవిధంగా ఉంది? ప్రస్తుత జత చేసిన కొత్త అంశాలేమిటి? ఈ విధానంపై వస్తున్న విమర్శలు, వాటికి ప్రభుత్వ సమాధానాల వారీగా పరిశీలించాలి.

గ్రీన్ క్రెడిట్స్ విధానం, ఇటీవల జత చేసిన అంశాలు

- గ్రీన్ క్రెడిట్స్ పథకం 2023-24 కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన ఒక వినూత్న పథకం. ఈ పథకాన్ని 2023, అక్టోబర్ 13న భారత ప్రభుత్వం నోటిఫై చేసింది.

గ్రీన్ క్రెడిట్ అంటే?

- అటవీ సంరక్షణ లేదా పచ్చదనం పెంపులో భాగంగా నిర్దేశిత స్థాయిలో మొక్కలు నాటి, వాటిని సంరక్షిస్తున్నందుకు వ్యక్తులకు, ప్రభుత్వ లేదా ప్రైవేటు సంస్థలకు, పరిశ్రమలకు కొన్ని బదిలీ చేసుకోదగ్గ పాయింట్లు (క్రెడిట్స్) లభిస్తాయి. అంటే ఒక మొక్కకు ఒక క్రెడిట్ ప్రాతిపదికన మారకపు విలువ గల పాయింట్లు సమకూరుతాయి. వీటినే గ్రీన్ క్రెడిట్స్ అంటారు.
- ఏదైనా పారిశ్రామిక అవసరాల కోసం చెట్లను, అడవులను నరికివేసినప్పుడు, పరిశ్రమలు నష్టపరిహారంగా గ్రీన్ క్రెడిట్స్‌ను కొనుగోలు చేసి పరోక్షంగా అడవులు/ చెట్ల పెంపకానికి దోహదపడతాయి. ఒకవేళ సదరు పరిశ్రమ స్వయంగా మొక్కల పెంపకాన్ని/ అడవుల పెంపకాన్ని చేపడితే వాటికి లభించే గ్రీన్ క్రెడిట్స్‌ను మరో ప్రాంతంలో తాము పారిశ్రామిక అవసరాల కోసం నిర్మాలించే మొక్కలకు బదులుగా వినియోగించుకోవచ్చు.

- మార్కెట్ ఆధారిత విధాన ఆవిష్కరణ (ఇన్నోవేషన్ మార్కెట్ బేస్డ్ మెకానిజం)గా పేర్కొన్న ఈ పథకం'లైఫ్ క్యాంపెయిన్ (Lifestyle for Environment)' కార్యక్రమంలో భాగంగా పరిగణిస్తున్నారు.
- ఈ పథకంలో సాధారణ వ్యక్తులు, వ్యవసాయదారులు, సామాజిక సమూహాలు, ప్రైవేటు లేదా ప్రభుత్వ రంగ సంస్థలు/పరిశ్రమలు పాలుపంచుకోవచ్చు. తాము సంరక్షిస్తున్న మొక్కలకు గ్రీన్ క్రెడిట్స్ పొందవచ్చు.
- 'ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్రీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ (ఐసీఎఫ్ఆర్ఈ)' యాజమాన్యంలో ఈ పథకం అమలవుతుంది. ఈ పథకం అమలు, పర్యవేక్షణ, కార్యక్రమ నిర్వహణ వంటివన్నీ ఈ సంస్థ ఆధ్వర్యంలో ఉంటాయి.
- గ్రీన్ క్రెడిట్స్ పొందాలనకునేవారు ఐసీఎఫ్ఆర్ఈ నిర్వహించే గ్రీన్ క్రెడిట్ రిజిస్ట్రీలో నమోదు కావాలి. తద్వారా నాటిన ప్రతి మొక్కను రెండు సంవత్సరాల అనంతరం ఐసీఎఫ్ఆర్ఈ మూల్యాంకనం చేసి గ్రీన్ క్రెడిట్స్ కేటాయిస్తుంది.
- ఈ గ్రీన్ క్రెడిట్స్‌ను అమ్ముకోవడానికి, కొనుక్కోవడానికి అనువుగా ఐసీఎఫ్ఆర్ఈ ఒక ఆన్‌లైన్ ట్రేడింగ్ ప్లాట్‌ఫాంను కూడా నిర్వహిస్తుంది.
- ఈ గ్రీన్ క్రెడిట్స్‌ను అటవీ చట్టాలను అనుసరించి, అటవీ భూముల బదలాయింపునకు పరిహారంగా కాని, సామాజిక, గవర్నెన్స్, పర్యావరణపరమైన ప్రభుత్వ నిబంధనల నిమిత్తంగా కాని, కార్పొరేట్ సామాజిక బాధ్యత పరంగా కాని వినియోగించుకోవచ్చు.
- ప్రస్తుతం పైలెట్ ప్రాజెక్టుగా కొనసాగుతున్న గ్రీన్ క్రెడిట్ పథకం తొలుత పచ్చదనం పెంపునకు, నేటి పరిరక్షణ చర్యలకు సంబంధించి గ్రీన్ క్రెడిట్స్ అందించనుండగా భవిష్యత్తులో ఈ గ్రీన్ క్రెడిట్స్ విధానాన్ని సుస్థిర వ్యవసాయ విధాన ఆచరణలకు, వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాలకు, వాయు కాలుష్య నివారణ చర్యలకు, మడ అడవుల పరిరక్షణ, పునరుద్ధరణ కార్యక్రమాలకు, సుస్థిర పర్యావరణ ఉత్పత్తులకు ఇచ్చే ఎకోమార్క్ లేబుల్ ఉత్పత్తులకు సుస్థిర భవనాలు, మౌలిక సదుపాయాల పరంగా కూడా విస్తరించే వ్యూహాలు ఉన్నాయి.
- ఇప్పటికే 13 రాష్ట్రాల అటవీ శాఖలు 387 ల్యాండ్ పార్సిళ్లను మొత్తంగా చూస్తే 10,983 హెక్టార్ల విస్తీర్ణంలోని క్షీణించిన అటవీ ప్రాంతాలను గ్రీన్‌క్రెడిట్ కార్యక్రమం కింద పునరుద్ధరణకు ఇవ్వడానికి సంసిద్ధమయ్యాయి.
- ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే నిమిత్తం ఇటీవల ఏప్రిల్ 12న కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ గ్రీన్ క్రెడిట్ ప్రోగ్రామ్‌కు సంబంధించి మరికొన్ని మార్గదర్శకాలు విడుదల చేసింది.
- ఈ మార్గదర్శకాల ప్రకారం అటవీ నిర్మూలనకు పరిహారంగా చేపట్టే అడవుల పెంపకంలో మొక్కల సాంద్రత ఎంత ఉండాలో నిర్ణయించే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఇచ్చారు. గతంలో హెక్టారుకు 1100 మొక్కలు ఉండాలనే నిబంధనను తొలగించి, ఎన్ని మొక్కలు ఉండాలనే నిర్ణయాన్ని ఆయా రాష్ట్ర భూముల లక్షణాలు, భౌగోళిక స్థితిగతులు, ఆవరణ వ్యవస్థలను బట్టి నిర్ణయించే హక్కు ఆ రాష్ట్రాలకు ఇచ్చారు.
- స్థానిక జాతుల పెంపకానికి సహజంగా ఉత్పత్తి అయిన విత్తన వ్యాప్తికి ప్రాధాన్యం ఇవ్వాలని కూడా నిబంధన పెట్టారు. అంతేకాకుండా పరిశ్రమలు పరిహారంగా చేపట్టే అడవుల పునరుద్ధరణ చర్యల నిమిత్తం పూర్తి స్థాయిలో గ్రీన్ క్రెడిట్స్‌ను వినియోగించరాదు. వారు పునరుద్ధరించాల్సిన మొత్తం అడవుల విస్తీర్ణంలో కేవలం కొంత శాతానికి బదులుగా మాత్రమే గ్రీన్ క్రెడిట్స్‌ను వినియోగించుకోవచ్చనే నిబంధనను కూడా కొత్తగా చేర్చారు. ఈ విధంగా పర్యావరణ హననానికి పాల్పడుతున్న పరిశ్రమలు గ్రీన్ క్రెడిట్స్ కొనుగోళ్ల ద్వారా బాధ్యతల నుంచి తప్పించుకోకుండా అడవుల పెంపకంలో ఎంతో కొంత వారినే భాగస్వాములను చేయడం ద్వారా మితిమీరి అటవీ భూముల ఆక్రమణకు పాల్పడకుండా నిరోధించే ప్రయత్నం జరిగింది. కొత్తగా మొక్కలు నాటడం కంటే ఆవరణ వ్యవస్థల పునరుద్ధరణకు సైతం ప్రాధాన్యం ఇచ్చింది. గ్రీన్ క్రెడిట్ విధానంలో ఉన్న కొన్ని లోపాల వల్ల పర్యావరణవేత్తల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి.

గ్రీన్ క్రెడిట్ విధానంపై విమర్శలు

1) గ్రీన్ క్రెడిట్ విధానం పర్యావరణ పరిరక్షణను వ్యాపారాత్మకం చేసింది. ఒకచోట అటవీ భూముల ధ్వంసానికి పరిహారంగా గ్రీన్ క్రెడిట్స్ కొనుగోలు చేయడం పర్యావరణ పరిరక్షణ స్ఫూర్తినే ప్రశ్నిస్తుంది. సులువుగా గ్రీన్ క్రెడిట్స్ పొందే వీలుండటంతో అటవీ ప్రాంతాలు యథేచ్ఛగా ధ్వంసమయ్యే అవకాశం ఉంది.
2) గ్రీన్ క్రెడిట్స్ ద్వారా నిర్మూలించిన అడవుల స్థానంలో మరో ప్రాంతంలో మొక్కల పెంపకం సాధ్యపడుతుంది. కానీ అడవితో పాటు ధ్వంసమైన అక్కడి పర్యావరణ వ్యవస్థ, జీవావరణాలను పునరుద్ధరించడం సాధ్యంకాదు అడవుల నిర్మూలనతో వన్యమృగ-మానవ సంఘర్షణ పెరుగుతుంది.
3) మైనింగ్, రసాయన పరిశ్రమలు వంటి వాటి కోసం పచ్చదనాన్ని నిర్మూలించడం వల్ల ఆ ప్రాంతంలో పర్యావరణ విఘాతంతో పాటు కొత్తగా అన్ని రకాల కాలుష్య స్థాయిలూ పెరుగుతాయి. ఆ ప్రాంతాన్ని ఇతర ప్రాంతాలతో పోలిస్తే క్రమంగా పర్యావరణ, వాతావరణ, ఆరోగ్య, ఆర్థికపరమైన అసమానతలకు లోనవుతుంది.
4) మొక్కలు నాటినప్పుడు అటవీ భూముల పునరుద్ధరణలో భాగంగా మొక్కలు నాటినప్పుడు స్థానికేతర జాతులు, ఆక్రమణ జాతులు ఆ ప్రాంతంలోకి ప్రవేశించి సహజ ఆవరణ వ్యవస్థను నాశనం చేసి సుస్థిర పర్యావరణ వ్యవస్థకు ప్రమాదం వాటిల్లవచ్చు.
5) భారతదేశంలో వైవిధ్యమైన అటవీ పర్యావరణాలు ఉన్నాయి. ఈ వైవిధ్యత కారణంగా ఒకచోట ధ్వంసమైన అడవిని మరో చోట పునరుద్ధరించలేం. మడ అడవుల వంటి ఆవరణ వ్యవస్థను పునర్‌సృష్టి చేయడం మరో ప్రాంతంలో సాధ్యపడదు.
6) గడ్డిభూములు ప్రత్యేక ఆవరణ వ్యవస్థను కలిగి ఉంటాయి. వాటిని మరో ప్రాంతంలో సృష్టించడం సాధ్యం కాదు.
7) కృత్రిమంగా ఒక ప్రాంతంలో అడవిని పెంచేటప్పుడు ఒకే రకమైన మొక్కలు ఎక్కువగా నాటడం వల్ల మోనోకల్చర్ ఏర్పడి జీవ వైవిధ్యత అక్కడి పర్యావరణంలో లోపిస్తుంది. ఇది అడవుల పునరుద్ధరణలో జరిగితే అక్కడున్న స్థానిక జాతులపై ప్రభావం పడి జీవవైవిధ్యం దెబ్బతింటుంది.

- గ్రీన్ క్రెడిట్స్‌ను పారిశ్రామిక సంస్థలు నిర్మూలించిన పచ్చదనంలో కొంత శాతానికి బదులుగా మాత్రమే వాడుకోగలరు. కాబట్టి వారు తిరిగి పచ్చదనం పునరుద్ధరణ బాధ్యత నుంచి పూర్తిగా తప్పుకోలేరు.
- వ్యక్తులను, సంస్థలను, సామాజిక సమూహాలను భాగస్వాములను చేస్తే ఉపాధి పెరగడంతో పాటు ప్రభుత్వంపై భారం కూడా తగ్గుతుంది.
- గ్రీన్ క్రెడిట్ శాతం పోను మిగతా శాతం అటవీ భూముల బదలాయింపు పరిహారాన్ని 'కాంపన్సేటరీ ఎఫారెస్టేషన్ ఫండ్ చట్టం-2016' నిర్దేశించిన విధంగా పరిశ్రమలకు కేటాయించిన అటవీ భూముల విస్తీర్ణానికి రెండింతల భూమిలో అడవుల పెంపకానికి అయ్యే వ్యయాన్ని అదే సాధారణ భూములను పరిశ్రమలకు కేటాయించిన పక్షంలో ఆ భూములకు సమాన మొత్తంలోని భూమిలో మొక్కల పెంపకానికి అయ్యే వ్యయాన్ని సదరు పారిశ్రామిక లేదా మైనింగ్ సంస్థ నష్ట పరిహార రూపంలో ప్రభుత్వానికి చెల్లించాలి. కాబట్టి పర్యావరణాన్ని వ్యాపారాత్మకం చేయడమనే విమర్శలో పస లేదన్నది ప్రభుత్వ వాదన.
- ఇంకా పైలెట్ ప్రాజెక్ట్ దశలోనే ఉన్నందున ఈ గ్రీన్ క్రెడిట్ విధానంలోని లోపాలకు సరైన పరిష్కార మార్గాలను అన్వేషించి మాత్రమే పూర్తిస్థాయిలో అమల్లోకి తీసుకువస్తే మాత్రమే ప్రయోజనం ఉంటుందని విశ్లేషకుల భావన.

మల్లవరపు బాలలత
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

పీజీ ప్రోగ్రామ్స్

యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో పీజీ ప్రోగ్రామ్స్‌లో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైంది.

- **కోర్సులు:** ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంబీఏ, ఎంఈడీ, ఎంపీహెచ్, ఎంఎఫ్ఏ తదితరాలు
- **సబ్జెక్టులు:** మ్యాథ్స్, ఫిజిక్స్, ఇంగ్లిష్, హిందీ, తెలుగు తదితరాలు
- **మొత్తం సబ్జెక్టులు:** 41
- **అర్హతలు:** సంబంధిత సబ్జెక్టులో డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు సీయూఈటీ (పీజీ)-2024 స్కోర్ సాధించి ఉండాలి.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 15
- **వెబ్‌సైట్:** http://acad.uohyd.ac.in

యూపీఎస్సీ...

కేంద్రంలోని వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 17
- **పోస్టులు:** అసిస్టెంట్ డైరెక్టర్, డిప్యూటీ కమిషనర్, అసిస్టెంట్ కంట్రోలర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 16
- **వెబ్‌సైట్:** https://upsc.gov.in

సీఎస్ఐఆర్-యూజీసీ నెట్

సీఎస్ఐఆర్-యూజీసీ నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ నోటిఫికేషన్‌ను ఎన్‌టీఏ విడుదల చేసింది.

- జాయింట్ సీఎస్ఐఆర్-యూజీసీ నెట్ ఎగ్జామ్ జూన్-2024
- **సబ్జెక్టులు:** కెమికల్ సైన్సెస్, లైఫ్ సైన్సెస్, ఎర్త్, అట్మాస్ఫియరిక్, ఓషన్ అండ్ ప్లానెటరీ సైన్సెస్, మ్యాథమెటికల్ సైన్స్, ఫిజికల్ సైన్స్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** మే 21
- **వెబ్‌సైట్:** https://csirnet.nta.ac.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- డీఎస్సీ: పీఐఈ, గ్రూప్స్: తెలంగాణ చరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

భారతదేశం నుంచి బానిసల ఎగుమతిని రద్దు చేసిన ఢిల్లీ సుల్తాన్?

1. 'రామచరిత మానస్' గ్రంథ రచయిత తుల సీదాస్ ఎవరి ఆస్థానంలో ఉన్నాడు?
1) శివాజీ 2) అక్బర్
3) షాజహాన్
4) బాలాజీ విశ్వనాథ్
2. కింది వాటిలో 'సంగమ యుగం'లో లేని రాజవంశం?
1) పల్లవులు 2) చోళులు
3) చేర 4) పాండ్య
3. ఖిలాఫత్ ఉద్యమాన్ని ప్రారంభించినవారు?
1) షౌకత్ అలీ 2) మహ్మద్ అలీ
3) మహ్మద్ అలీ జిన్నా 4) 1, 2
4. కింది పార్టీలు, స్థాపకులను జతపర్చండి?
1. గదర్ పార్టీ ఎ. లాలా హరదయాళ్
2. ఇండియన్ లేబర్ పార్టీ బి. అంబేద్కర్
3. స్వరాజ్య పార్టీ సి. చిత్తరంజన్ దాస్
4. ఫార్వర్డ్ బ్లాక్ డి. సుభాష్ చంద్రబోస్
1) 1-ఎ, 2-సి, 3-బి, 4-డి 2) 1-డి, 2-బి, 3-ఎ, 4-సి
3) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి 4) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
5. కశ్మీర్‌ను పాలించిన రాజుల చరిత్ర గురించి వివరిస్తున్న గ్రంథం?
1) ఆముక్త మాల్యద 2) రాజతరంగణి
3) గాథాసప్తశతి 4) పరిశిష్ట పర్వన్
6. 'సతీ సహగమనం' గురించి మొదటిసారి తెలిపిన శాసనం?
1) ఎరాన్ 2) ఐహోలు
3) మిత్తూర్ 4) బేస్‌నగర్
7. అశోకుని కాలంలో కరువులు వచ్చినప్పుడు ప్రజలను ఆదుకోవడానికి ధాన్యాన్ని రిజర్వ్ చేసుకొన్నట్లుగా ఏ శాసనం ద్వారా తెలుస్తుంది?
1) బఱ్ఱూ శాసనం
2) ఎర్రగుడి శాసనం
3) సోహగురా శాసనం
4) మస్కీ శాసనం
8. భారతదేశం నుంచి బానిసల ఎగుమతిని రద్దు చేసిన ఢిల్లీ సుల్తాన్?
1) ఫిరోజ్ షా తుగ్లక్
2) మహ్మద్ బీన్ తుగ్లక్
3) అల్లాఉద్దీన్ ఖిల్జీ
4) ఇల్‌టుట్ మిష్
9. కింది వాటిలో సరైనవి?
1) అక్బర్ సమాధిని దోచుకున్న జాట్ నాయకుడు- చూరమన్
2) జాట్ ప్లేటో బిరుదు కలిగినది - సూరజ్‌మల్
3) 1 మాత్రమే 4) 1, 2
10. 'అలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్'కు మొదటి అధ్యక్షుడు?
1) జవహర్‌లాల్ నెహ్రూ
2) లాలా లజపతిరాయ్
3) బాలగంగాధర్ తిలక్
4) సర్దార్ వల్లభాయ్ పటేల్
11. పేదలు కటిక దరిద్రంలో ఉండగా, ధనికులు సిరిసంపదలతో విలాసవంత జీవితం గడుపుతున్నారని విజయనగర రాజ్యంలోని ఆర్థిక అసమానతల గురించి తెలిపిన విదేశీ యాత్రికుడు?
1) అథనేషియస్ నికిటిన్
2) డ్యూరేట్ బార్బోజ
3) అబ్దుల్ రజాక్
4) నికోలో డి కాంటి
12. 'నాణేల ముద్రణా యువరాజు'గా ఎవరిని పిలుస్తారు?
1) అక్బర్ 2) మహ్మద్ తుగ్లక్
3) షేర్షా 4) జహంగీర్
13. కింది వాటిని జతపర్చండి.
1. కౌముదీ మహోత్సవం ఎ. కామందకుడు
2. నీతిసారం బి. వజ్జికుడు
3. ముద్రారాక్షసం సి. విశాఖదత్తుడు
4. శిలప్పాధికారం డి. ఇళంగో అడిగళ్
1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
4) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ
14. 'విచిత్ర చిత్తుడు' అనే బిరుదు కలిగిన పల్లవ రాజు?
1) మహేంద్ర వర్మ
2) నరసింహ వర్మ
3) సింహ విష్ణువు 4) నంది వర్మ
15. 'చండీ బీ వార్', 'జప్‌జీ సాహిబ్', 'విచిత్ర నాటక్' ఏ సిక్కు మత గురువు రచనలు?
1) గురు అర్జున్ దేవ్
2) గురు గోవింద్ సింగ్
3) తేజ్‌బహదూర్
4) హరగోవింద్ సింగ్
16. ఏ సూఫీ మత గురువు బోధనలు 'ఆదిగ్రంథ్'లో ఉన్నాయి?
1) షేక్ మొయినుద్దీన్ చిస్తీ
2) షేక్ ఫరీదుద్దీన్
3) కుతుబుద్దీన్ భక్తియార్ కాకి
4) షేక్ సలీం చిస్తీ
17. 'జాఫర్' అనే కలం పేరుతో రచనలు చేసిన మొఘల్ చక్రవర్తి?
1) బాబర్ 2) రెండో షా ఆలం
3) బహదూర్ షా 4) ఔరంగజేబ్
18. కింది వాటిలో సరైనవి?
1) రాజా రామ్మోహన్ రాయ్‌ని తన పెన్షన్ కేసు విషయమై లండన్‌కు పంపించిన మొఘల్ చక్రవర్తి రెండో అక్బర్
2) రెండో బహదూర్ షా మరణంతో మొఘలుల వంశం అంతమైంది
3) 1 4) 1, 2
19. 'ఒక నాట్యకత్తెను బౌద్ధమతంలోకి మార్చుట' అనే కథ ఉన్న గ్రంథం?
1) తోల్కప్పియం 2) శిలప్పాధికారం
3) తిరుక్కురళ్ 4) మిళిందపన్హా
20. 'ఆగ్రా'ను నిర్మించిన ఢిల్లీ సుల్తాన్?
1) సికిందర్ లోడి
2) ఫిరోజ్ షా తుగ్లక్
3) నసీరుద్దీన్ మహ్మద్ షా
4) ఇబ్రహీంఖాన్ లోడి
21. 'తూర్పు దేశాల్లో విప్లవ ప్రతీక' అని లెనిన్ పొగిడిన భారత కమ్యూనిస్ట్ నాయకుడు?
1) ఎస్ఏ డాంగే
2) మానవేంద్రనాథ్ రాయ్
3) ముజఫర్ అహ్మద్
4) సుభాష్ చంద్రబోస్
22. కింది వారిలో గదర్ పార్టీతో సంబంధం కలిగినవారు?
1) సోహన్ సింగ్ భక్నా
2) పండిత్ కాశీరాం
3) సర్దార్ బలవంత్ సింగ్
4) పై అందరూ
23. 'బందీ జీవన్', 'ది రెవల్యూషనరీ' గ్రంథాల రచయిత?
1) జోగేష్ చంద్ర చటర్జీ
2) రాంప్రసాద్ బిస్మిల్
3) సచింద్రనాథ్ సన్యాల్
4) అష్ఫాఖుల్లా ఖాన్
24. గాంధీ ఏ ఉద్యమాన్ని 'ఫైట్ ఫర్ ఫినిష్'గా అభివర్ణించాడు?
1) దండి సత్యాగ్రహం
2) క్విట్ ఇండియా ఉద్యమం
3) సహాయ నిరాకరణోద్యమం
4) ఖిలాఫత్ ఉద్యమం
25. వ్యవసాయ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిన ఢిల్లీ సుల్తాన్?
1) అల్లాఉద్దీన్ ఖిల్జీ
2) మహ్మద్ బిన్ తుగ్లక్
3) ఫిరోజ్ షా తుగ్లక్
4) బాల్బన్
26. 'కమ్యూనిస్టు సిద్ధాంతాల పూజారి' అని ఎవరిని పిలిచేవారు?
1) మహాత్మాగాంధీ
2) జవహర్‌లాల్ నెహ్రూ
3) సుభాష్ చంద్రబోస్
4) ఎంఎన్ రాయ్
27. కమ్యూనల్ అవార్డులో భాగంగా దళితులకు కేటాయించిన ప్రత్యేక నియోజకవర్గాల సంఖ్య?
1) 71 2) 78 3) 91 4) 61
28. 'గ్రామాలకు తరలండి (గో బ్యాక్ టు విలేజెస్)' అనే నినాదం ఇచ్చింది ఎవరు?
1) మహాత్మాగాంధీ
2) చిత్తరంజన్ దాస్
3) అరబిందో ఘోష్
4) స్వామి వివేకానంద
29. వహాబీ ఉద్యమం స్థాపకుడు?
1) మహ్మద్ ఖాసిం
2) తుర్రెబాజ్ ఖాన్
3) సయ్యద్ అహ్మద్ బరెల్వీ
4) హాజీ షరియతుల్లా
30. కింది వాటిని జతపర్చండి?
1. ఆత్మీయ సభ ఎ. రాధాకంత్ దేవ్
2. ధర్మ సభ బి. రాజా రామ్మోహన్ రాయ్
3. సోషల్ సర్వీస్ లీగ్ సి. జీడీ అగార్కర్
4. దక్కన్ ఎడ్యుకేషనల్ సొసైటీ డి. ఎన్ఎం జోషి
1) 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3) 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
4) 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
31. 'భారతీయ తర్కశాస్త్ర పితామహుడిగా ప్రసిద్ధి చెందింది?
1) దిగ్నాగుడు
2) ఆచార్య నాగార్జునుడు
3) అశ్వఘోషుడు
4) కపిలుడు
32. 'అఫ్రఫీ' అనే బంగారు నాణెం, 'దామ్' అనే వెండి నాణేన్ని ప్రవేశ పెట్టింది?
1) మహ్మద్ బిన్ తుగ్లక్ 2) షేర్షా
3) జహంగీర్ 4) అక్బర్
33. మామిడి పండును దేశంలో ఉత్తమమైన పండుగా అభివర్ణించిన మొఘల్ చక్రవర్తి?
1) అక్బర్ 2) జహంగీర్
3) బాబర్ 4) ఔరంగజేబు
34. 'చిరాగ్-ఇ-ఢిల్లీ (ఢిల్లీకి దీపం)'గా పిలిచే సూఫీ మత గురువు ఎవరు?
1) నసీరుద్దీన్
2) షేక్ సలీం చిస్తీ
3) గేసుదరాజ్
4) హజ్రత్ నిజాముద్దీన్ ఔలియా
35. ఏ భక్తి ఉద్యమకారుని మరణం తర్వాత వారి శిష్యులు 'గౌడియ వైష్ణవం' అనే నూతన శాఖను ఏర్పాటు చేశారు?
1) రామానుజాచార్యుడు
2) చైతన్యుడు
3) వల్లభాచార్యుడు
4) రామానందుడు
36. శ్రీకృష్ణ దేవరాయ ఆస్థానాన్ని సందర్శించిన భక్తి ఉద్యమకారుడు?
1) శ్రీపాదాచార్య 2) అన్నమాచార్య
3) వల్లభాచార్యుడు 4) మధ్వాచార్యుడు
37. భారతీయ వీణ, పర్షియన్ వాయిద్యం తంబూర ల మిశ్రమమే?
1) తంబర్ 2) సారంగి
3) సితార్ 4) రబబ్

సమాధానాలు

1-2,	2-1,	3-4,	4-3,
5-2,	6-1,	7-3,	8-1,
9-4,	10-2,	11-1,	12-2,
13-3,	14-1,	15-2,	16-2,
17-3,	18-4,	19-2,	20-1,
21-2,	22-4,	23-3,	24-1,
25-2,	26-2,	27-1,	28-2,
29-3,	30-4,	31-1,	32-2,
33-3,	34-1,	35-2,	36-3,
37-3.			

సాసాల మల్లికార్జున్
అసిస్టెంట్ ప్రొఫెసర్
ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, కోరుట్ల

డైలీ కరెంట్ అఫైర్స్

1. ఏడాదిలో అత్యధిక రోజులు సమావేశమైన శాసనసభల్లో ఏ రాష్ట్రాలు మొదటి మూడు స్థానాల్లో ఉన్నాయి?
1) మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్, కర్ణాటక
2) మహారాష్ట్ర, కర్ణాటక, ఉత్తరప్రదేశ్
3) పశ్చిమబెంగాల్, తెలంగాణ, మధ్యప్రదేశ్
4) అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, హర్యానా
జవాబు: 1
2. ప్రపంచ కాలుష్య దేశాల జాబితాలో 2023లో భారత్ మూడోస్థానంలో ఉంది. తొలి రెండు స్థానాల్లో ఉన్న దేశాలు?
1) శ్రీలంక, ఇండోనేషియా
2) జింబాబ్వే, వెనెజులా
3) బంగ్లాదేశ్, పాకిస్థాన్
4) పాకిస్థాన్, ఇరాన్
జవాబు: 3
3. దేశంలోని కింది ఏ ప్రాంతాల్లో ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్స్ ఉన్నాయి?
1) రామగుండం, కాయంకుళం
2) సింహాద్రి ఫ్లోటింగ్ సోలార్ పీవీ ప్రాజెక్ట్
3) చండీగఢ్ 4) పైవన్నీ
జవాబు: 4
4. రాష్ట్రంలో ఎన్‌టీపీసీ నెలకొల్పిన ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ రామగుండంలో ఉంది. అయితే దీని సామర్థ్యం ఎంత? (మెగావాట్లలో)
1) 1000 2) 100
3) 92 4) 500
జవాబు: 2
5. దేశంలో మొదటి ఏఐ యాంకర్ పేరు?
1) లీనా 2) చిట్టి 2.0
3) సనా 4) మొనాకో
జవాబు: 3
6. 46వ అంటార్కిటిక్ ట్రీటీ కన్సల్టేటివ్ మీటింగ్, పర్యావరణ పరిరక్షణ కమిటీ 26వ సమావేశాన్ని ఎక్కడ నిర్వహిస్తున్నారు?
1) వైజాగ్ - ఏపీ
2) కొచ్చి - కేరళ
3) హైదరాబాద్ - తెలంగాణ
4) న్యూఢిల్లీ
జవాబు: 2

సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ, హైదరాబాద్ సౌజన్యంతో